స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

షైన్
సూపర్ స్పెషాలిటి దంత వైద్యశాల
ప్రత్యేకతలు
- పూర్తిగా/పాక్షికంగా కదులుతున్న పళ్ళతో బాధపడుతున్న వారికి అత్యాధునిక పద్ధతిలో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట.
- ఇంప్లాంటేషన్.
- ఎత్తుపళ్ళు, వంకరపళ్ళు సరిచేసే చికిత్స.
- రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్.
డా॥ SK. మహమ్మద్ అలి
కాస్మెటిక్ డెంటల్ సర్జన్
16-1064, ... నెల్లూరు -524 001.
ఫోన్ : 0861 - 2340032

# జమీన్‌రైతు

సంపుటి : 79 సంచిక 33 15-8-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-


a ★★★ hotel with 5 star comforts
D.R. UTTHAMA ★★★ HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003, Ph: 0861 - 2317777

### మహాకూటమి ఆవిర్భావంతో...

# కాంగ్రెస్‌వాదుల గుండెల్లో రైళ్లు!

జాతీయస్థాయిలో జరుగుతున్న తృతీయ ఫ్రంట్ ప్రయత్నాలు రాష్ట్ర కాంగ్రెస్ వాదులకు పగలే పీడ కలలు తెప్పిస్తున్నాయి. తెలుగుదేశం, తెలంగాణా రాష్ట్ర సమితి, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, బహుజన సమాజ్ పార్టీ కల్సి ఒక కూటమిగా రేపటి ఎన్నికలలో పోటీ చేయబోవడం కాంగ్రెస్ వాదుల గుండెలలో రైళ్లు పరుగెత్తిస్తున్నాయి. అసలే చిరంజీవి రాజకీయ ప్రవేశం తమ కొంప ముంచుతుందేమోనని భయంతో హడలి చస్తున్న కాంగ్రెస్ నేతలు, తృతీయ కూటమి ప్రయత్నాలు చూసి అధైర్య పడి పోతున్నారు.

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి 25 నుంచి 35 శాతం వరకు ఓటు బ్యాంకు వుంది. 2004 ఎన్నికలలోనే కాక, ఇటీవల జరిగిన తెలంగాణా ఉప ఎన్నికలలో కూడా ఈ విషయం సందేహాతీతంగా ధృవపడింది. 2004 ఎన్నికలు ఆ పార్టీ చరిత్రలో అత్యంత హీనమైన పరిస్థితికి దర్పణాలు. అంతకంటే అధోపతనం వుండదని ప్రత్యర్థులు కూడా అంగీకరించక తప్పదు. కాంగ్రెస్ పార్టీకి ఆ ఎన్నికలలో దాదాపు 50 శాతం ఓట్లు వచ్చాయి. వాటిలో ఉభయ కమ్యూనిస్టులు, టిఆర్ఎస్ కల్సి వున్నాయి. మొన్నటి ఉపఎన్నికలలో టిఆర్ఎస్ 37శాతం ఓట్లు సాధించింది. రేపటి ఎన్నికలలోనూ ఆ స్థాయి కొనసాగే అవకాశం సహజంగా వుంటుంది.

**గత అసెంబ్లీ ఎన్నికలలో వైఎస్ చేసిన ప్రయోగమే రేపటి ఎన్నికల్లో చంద్రబాబు చేయబోతున్నాడు.**

ఉభయ కమ్యూనిస్టులకు నల్గొండ, ఖమ్మం వంటి జిల్లాలలో విస్తృత స్థాయి ఓటు బ్యాంకు వుంది. రాష్ట్రం మొత్తం మీద చూస్తే సరాసరిన 5 నుంచి 7 శాతం వరకు ఓట్లు వస్తాయి వారికి. బహుజన సమాజ్ పార్టీకి 2 నుంచి 5 శాతం ఓట్లు వున్నాయి.

గత ఎన్నికలలో కాంగ్రెస్‌ది మహాకూటమి క్రింద లెక్క ఉభయ కమ్యూనిస్టులతో పాటు, టిఆర్ఎస్ వారితో కల్సింది. లోపాయకారిగా మజ్లిస్‌లతోను అవగాహన పెట్టుకున్నారు. తెలుగుదేశం బలీయమైన పార్టీ కాబట్టి, తొమ్మిదేళ్లుగా నియంతృత్వ రాజ్యం నడుపుతున్నది కాబట్టి, దాన్ని దెబ్బ తీయాలంటే తమ ఒక్కరి బలం చాలదని, అందరి సహకారం వుంటేనే అధికారం సాధ్యమని ఆనాడు అందరూ ఏకాభిప్రాయానికి వచ్చారు. యాభై అయిదేళ్ల ఆంధ్ర రాష్ట్ర ఎన్నికల చరిత్రలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కల్సి నడవడం అదే ప్రథమం. దాన్నిబట్టే అనాటికి వారి మానసిక స్థితిని అర్థం చేసుకోవచ్చు.

ఇప్పుడా పరిస్థితి చంద్రబాబుకు వచ్చింది. ఆనాడు కాంగ్రెస్ చేసిన ప్రయోగమే తాను చేయబోతున్నాడు. కమ్యూనిస్టులతో పొత్తు ఆయనకు కొత్త కాదు. కానీ, టిఆర్ఎస్‌తో కలవబోవడమే పచ్చి రాజకీయ అవకాశ వాదం. ఆరు

తొరవ 14వ పేజీలో


శ్రీమతి వంగపాటి సుబ్బమ్మ గారు
మరణం : 03-08-2008

శ్రద్ధాంజలి

నిరంతరం శ్రమకోర్చి మమ్మల్ని ఉన్నత శిఖరాలకు చేర్చిన మీరు
మమ్మల్ని దుఃఖసాగరంలో ముంచి తిరిగిరాని లోకాలకు తరలి వెళ్ళారు.
మా పై మీరు చూపిన ప్రేమానురాగాలు మా హృదయాంతరాలలో
పదిలపరుచుకొంటాం. దివి నుండి మీ ఆశీస్సులు
సదా మాకు ఉండాలని కోరుకొంటూ...
మీ ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...
అశృనయనాలతో...

భర్త - వంగపాటి నాగయ్య

కుమారులు - కోడళ్ళు
వంగపాటి నాగరాజు - లీలమ్మ
వంగపాటి నాగమణి - అరుణమ్మ
వంగపాటి నాగేశ్వరరావు - శైలజ
శ్రీ లక్ష్మీశ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ - నెల్లూరు.

కుమార్తెలు - అల్లుళ్ళు
భాగం నాగసులోచన - చిన్న కాజయ్య
నేరెళ్ళ నాగసునీత - శ్రీనివాసులు

మనుమలు
వంగపాటి కిరణ్,
వంగపాటి సతీష్
భాగం హాజరత్తయ్య
వంగపాటి లక్ష్మీ శ్రీనివాస్

మనుమరాండ్రు
వంగపాటి సుప్రియ,
వంగపాటి శోభ
వంగపాటి నిరూప,
నేరెళ్ళ రమ్య, నేరెళ్ల హాలిక

# హాస్టళ్ల రిపేర్లకు 50లక్షలు!

జిల్లాలో సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాల మరమ్మత్తులకు మొదటి విడతగా 50 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆ శాఖాధికారి వీరఓబు చెప్పారు. ఉదయగిరి నియోజక వర్గంలోని వింజమూరు, ఉదయగిరి సాంఘిక సంక్షేమ వసతి

### ఈ నెలాఖరుకు అన్ని సౌకర్యాలు

గృహాలను ఇటీవల ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి ఈ నిధులు వినియోగిస్తాం. ఎస్సీ కార్పొరేషన్, ఆర్‌అండ్‌బి, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల ద్వారా పనులు జరిపిస్తామన్నారు. విద్యార్థులకు ఇచ్చే కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 40 నుంచి 75 రూపాయలు, బాలురకు 62 రూపాయలుగా పెంచినట్లు చెప్పారు. ప్రతి విద్యార్థికి నాలుగు జతల బట్టలు, రెండు బెడ్ షీట్లు అందేటట్లు చూస్తామన్నారు.

తొరవ 14వ పేజీలో


నెల్లూరు శబరి శ్రీరామక్షేత్రంలో జరుగుతున్న రామకోటి యజ్ఞంలో పాల్గొనను వచ్చిన పెద్ద జియ్యర్‌స్వామి.

# వెంకటగిరి బస్టాండ్ ఆధునీకరణ

మంత్రి రాజ్యలక్ష్మి ప్రత్యేక శ్రద్ధతో వెంకటగిరి ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణకు 14 లక్షల రూపాయలు విడుదలయ్యాయి. ఈ బస్టాండ్ గుంట మిట్టలతో అధ్వాన్నంగా వుంది. ప్రహరీ దెబ్బతిని, వర్షమొస్తే బస్టాండ్‌లో కాలు పెట్టలేని దుస్థితి. సిమెంటు కాంక్రీటు

### 14లక్షల రూపాయల నిధులు విడుదల

వేయడం వల్ల బస్టాండ్‌లో సగం సమస్యలు తీరుతాయి. వెంకటగిరి డిపోలో 82 బస్సులున్నాయి. వీటిలో 20 బస్సులు కండీషన్‌లో లేవు. ఇటీవల వచ్చిన రెండు హైటెక్ బస్సులు దూర ప్రాంతాలకు వెళ్తున్నాయి. బస్టాండ్ ఆధునీకరణ పనులు త్వరితగతిన మొదలెట్టాలని వెంకటగిరీయులు కోరుతున్నారు.

# ఆత్మకూరు రాజకీయం గరం... గరం!

అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల వ్యవధి వున్నా అధికార పార్టీ తరపున ఆత్మకూరు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు పలువురు ఆసక్తి కనపరుస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడుతోపాటు ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీచైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య తరపున ఆయన మేనల్లుడు గిరినాయుడు ఎవరి ప్రయత్నాలు వారు కొనసాగిస్తున్నారు. కొమ్మి, బొమ్మి కుటుంబాల మధ్య రాజకీయ స్నేహం బలపడడంతో తాను ఈసారి కూడా ఎమ్మెల్యేనవుతానన్న ధీమా లక్ష్మయ్య నాయుడులో వుంది.

### ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీ!

అయితే కొమ్మి లక్ష్మయ్య నాయుడు ఏ పార్టీలో చేరాలన్నా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒప్పుకోవడం లేదు. చిరంజీవి పార్టీలో చేరేందుకు లక్ష్మయ్య నాయుడు, డాక్టర్ మిత్రాను కలవడం జరిగింది. ఎమ్మెల్సీ రాఘవరెడ్డి అన్నీ పార్టీల గడపతొక్కుతూ లక్ష్మయ్య నాయుడిని ఆ పార్టీల్లో చేర్చుకోమని కోరుతున్నారు. కొమ్మిని నమ్మి ఏ పార్టీ టిక్కెట్ ఇవ్వదని, ఈ విధంగానైనా ఛాన్స్ కొట్ట వచ్చునేది రాఘవ ఆలోచన. కొమ్మి రాజకీయంగా కాకలు తీరిన యోధుడు. వెంకయ్యనాయుడు, ఆంజనేయరెడ్డి, పాపకన్ను సోదరులు, సివి శేషారెడ్డి వంటి రాజకీయ వుద్దండులను బోల్తా కొట్టించిన ఘనుడని అందువల్ల ఆయన వెన్నంటి వుండి టిక్కెట్ పొందాలని తన అనుచరుల వద్ద రాఘవ వాఖ్యానించి

తొరవ 14వ పేజీలో

### సంగంలో విద్యుత్ కష్టాలు

విద్యుత్ కోతతో సంగం మండల

తొరవ 14వ పేజీలో


నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగిన తన జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సినీనటుడు సుమన్.


చిరంజీవికి మద్దతుగా నెల్లూరు బారాషహీద్ దర్గాలో ఫాతేహా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న షమ్మి, ఆయన అనుచరులు.

# మేకపాటి ఇంట రాజకీయ సందడి

మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో 3తేది జరిగిన మేకపాటి వెంకురెడ్డి నాల్గవ వర్ధంతి సభను మేకపాటి బ్రదర్స్ తమ రాజకీయ ప్రయోజనానికి ఉపయోగపడే విధంగా మలచుకొన్నారు. నరసారావుపేట ఎమ్పీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పునర్విభజన తర్వాత ఏర్పడ్డ ఉదయగిరి, ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రాజకీయ నాయకులు హాజరయ్యారు. మేకపాటి సోదరుల దృష్టిలో పడే తపనలో తమ తమ వర్గీయులతో బలప్రదర్శన చేసినంత పనిచేశారు. ఉదయగిరిలోని

### తరలి వచ్చిన నయా నాయకులు

పాత మండలాలకు చెందిన నాయకులు షరామామూలుగా వచ్చినా, కొత్తగా చేరిన కలిగిరి, జలదంకి, కొండాపురం మండలాల నుంచి వచ్చిన నాయకుల హడావుడి ఎక్కువగా వుండింది. కలిగిరి మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు మాల్యాద్రిరెడ్డి, రామిరెడ్డి ఒక జట్టుగా హాజరుకాగా, కలిగిరి జడ్పీటిసి మెట్టుకూరి చిరంజీవిరెడ్డి తన

తొరవ 14వ పేజీలో

# శాస్త్రవేత్తలు తగ్గి పోతున్నారు

ప్రస్తుతం సాంకేతిక విద్య చదువుతున్న విద్యార్థుల్లో ఎక్కువ మంది సాఫ్ట్‌వేర్, ఐటి రంగాలను ఎంచుకొంటున్నందున భవిష్యత్‌లో శాస్త్రవేత్తలు కరవయ్యే ప్రమాదం వుందని షార్ కంట్రోలర్ ఐ.శేషగిరిరావు ఆందోళన వెలిబుచ్చారు. సూళ్ళూరుపేటలోని ఓ స్కూల్‌లో బాలశ్రీ అవార్డుల పోటీకి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థుల్లో సృజనాత్మకశక్తిని వెలికి తీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థుల ప్రతిభ, శ్రద్ధ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక పద్మావతి విద్యాలయం కరస్పాండెంట్ ఉషాబాల మాట్లాడుతూ మానవ

### షార్ కంట్రోలర్ ఆవేదన

వనరులు దేశాభివృద్ధికి ఎంతో దోహదపడుతాయన్నారు. శాస్త్రవేత్తల వల్ల కలిగే మేలును విద్యార్థులకు వివరించి చెప్పారు. స్పేస్ సెంట్రల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.రాధాకృష్ణన్, వైస్ ప్రిన్సిపాల్ సౌందర్యరాజ్, ట్రినిటాట్స్ స్కూల్ కరస్పాండెంట్ వి. ధనుంజయరెడ్డి, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


కొడవలూరు మండలం వెంకన్నపురం గ్రామంలో సీనియర్ ఐఎఎస్ అధికారి పి.కృష్ణయ్య నిర్మించిన వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో పూజలు చేస్తున్న కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, రాష్ట్ర మంత్రి రఘువీరారెడ్డి, కలెక్టర్ రాంగోపాల్, ఎస్పీ మల్లారెడ్డి, కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి.

# ఒలింపిక్స్‌లో బంగారు పతకం ఆనందకరం!

108 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఒలింపిక్స్‌లో భారత దేశ పతాకం రెపరెపలాడింది. చైనాదేశం బీజింగ్‌లో జరుగుతున్న ఒలింపిక్స్‌లో మన దేశానికి చెందిన ప్రఖ్యాత షూటర్ అభినవ్‌బింద్రా పది మీటర్ల రైఫిల్ షూటింగ్‌లో బంగారు పతకం సాధించడం ద్వారా ఒలింపిక్స్‌లో మొట్ట మొదటిసారిగా త్రివర్ణ పతాకానికి పసిడి సొబగులు అద్ది విను వీధుల్లో దేశ కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింపజేశాడు. 1900 సంవత్సరంలో భారత దేశం ఒలింపిక్స్‌లోకి ప్రవేశించిన తర్వాత అనగా శతాబ్దానికి పైగా సుదీర్ఘ నిరీక్షణ తర్వాత వ్యక్తిగత పోటీలో స్వర్ణ పతకం సాధించడం ఇదే మొదలు. దేశానికి చారిత్రాత్మక విజయం సాధించి పెట్టిన ఘనత అభినవ్‌బింద్రాకే దక్కింది. పది మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో 25 ఏళ్ల పంజాబి కుర్రోడు చైనా, ఫిన్‌ల్యాండ్ షూటర్లతో పోటీపడి ప్రథమునిగా నిలచి పసిడి పతకం సాధించడం ద్వారా బీజింగ్‌లో మువ్వన్నెల జండాను ఎగురవేయడమే కాక జాతీయగీతమైన జనగణమనను ఆలపించేలా చేసి దేశంలోని కోట్లాది మంది భారతీయుల హృదయాలు వుప్పొంగేలా చేశాడు బింద్రా. యూరప్‌లోని లీచెన్‌స్టీన్ యువరాణి చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకొని దేశ కీర్తిప్రతిష్ఠలను సగౌరవంగా పరాయి గడ్డపై నిలబెట్టాడు. ఓ శతాబ్దం నిరీక్షణ అనంతరం బంగారు పతకం సాధించడం అనేది భవిష్యత్తు క్రీడల్లో మరిన్ని విజయాలకు నాంది వంటిదని దేశ ప్రజలు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. అభినవ్‌బింద్రా కంటే మరెంతోమంది క్రీడాకారులు ప్రతిభ కలిగి వుండి ఒలింపిక్స్‌లో చతికిలపడటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమౌతున్నాయి. టెన్నిస్ స్టార్ సానియా మీర్జా తదితర క్రీడాకారులు తమ ఆటలపై దృష్టి పెట్టక పలు కంపెనీలకు అంబాసిడర్లుగా, మోడళ్లుగా వ్యవహరించడం వల్ల వచ్చే ఆదాయంపైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరించడంతో తమ తమ రంగాల్లో విజయాలను సొంతం చేసుకోలేక పోతున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. దేశంలోని పలువురు యువకులు సైతం ఆటలంటే కేవలం క్రికెట్ తప్ప మరేదీ క్రీడగా గుర్తించక క్రికెట్ వ్యామోహంలో పడి కొట్టుకపోతున్నారు. అలాంటి వారికి అభినవ్‌బింద్రా సాధించిన విజయం ఒక మార్గదర్శకత్వం కానుంది. ఈ ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించడంపై పలువురి అభిప్రాయాలు ఈ విధంగా వున్నాయి.


ఎన్నో ఏళ్లనాటి కలను నిజం చేసిన అభినవ్ బింద్రా.

## చారిత్రాత్మక విజయం

ఒలింపిక్స్‌లోకి భారతదేశం అడుగిడిన తర్వాత వ్యక్తిగత పోటీలో స్వర్ణ పతకం సాధించడం అనేది ఒక చారిత్రాత్మక విజయం. అలాంటి విజయాన్ని సొంతచేసుకొన్న పంజాబ్ షూటర్ అభినవ్‌బింద్రా నిజంగా దేశం గర్వించ తగ్గ క్రీడాకారుడు. దేశ కీర్తిపతాకను ప్రపంచ స్థాయిలో ఎగురవేసిన బింద్రాను ఆదర్శంగా తీసుకొని మరింత మంది క్రీడాకారులు విజయాలు సాధించాలి.



**శ్రీనివాసులు**, నెల్లూరు.

## మరింత ప్రోత్సహించాలి!



దేశంలో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు వున్నారు. వెన్నుతట్టి ప్రోత్సహించినట్లయితే దేశకీర్తి ప్రతిష్ఠలను ప్రపంచానికి చాటి చెప్పగలిగిన వారు ఎందరో వున్నారు. కానీ ప్రభుత్వం నుంచి, క్రీడా సంస్థల నుంచి తగిన ప్రోత్సాహం లభించనందువల్ల ఎందరో క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలుగానే మిగిలిపోతున్నారు. ఒలింపిక్స్‌లో రైఫిల్ షూటింగ్‌లో తొలి సారిగా దేశానికి స్వర్ణపతకాన్ని అందించిన అభినవ్‌బింద్రా నిజంగా దేశం గర్వించదగ్గ క్రీడాకారుడు అనడంలో సందేహం లేదు.

**కె. శేఖర్**, నెల్లూరు.

## అభినందనీయుడు

బీజింగ్ ఒలింపిక్స్‌లో రైఫిల్ షూటింగ్‌లో స్వర్ణపతకం సాధించిన పంజాబ్ యువకుడు అభినవ్‌బింద్రా నిజంగా అభినందనీయుడు. 108 సంవత్సరాల అనంతరం మొట్ట మొదటిసారిగా ఒలింపిక్స్‌లో భారతదేశానికి స్వర్ణాన్ని అందించిన ఘనత అభినవ్‌కే దక్కింది. చిరుప్రాయంలోనే చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలచిపోయే విజయాన్ని అందించిన అభినవ్ భారతీయులకు అభిమాన పాత్రుడయ్యాడు.



**రవిప్రసాద్**, నెల్లూరు.

# రైలు ప్రయాణీకుల ప్రాణాలు గాలిలో దీపమా?

సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ప్రయాణ సౌకర్యంగా వుండేవి రైళ్లు. అన్ని వర్గాల వారికి అందుబాటులో వుండే రైళ్లలో నిత్యం లక్షలాదిమంది దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తూ వుంటారు. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు పనిచేసే ప్రభుత్వ సంస్థ రైల్వే కావడం గమనార్హం. ఎక్కువ సంఖ్యలో వివిధవర్గాల వారు ముఖ్యంగా సామాన్య, మధ్యతరగతివారు ప్రయాణించే రైళ్లలో కనీస సౌకర్యాలు వుండడం లేదన్నది ఇటీవల ప్రధానంగా ఎదుర్కొంటున్న ఆరోపణ. ముఖ్యంగా అనునిత్యం దేశమంతటా వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో భద్రత కరువైందనేది పలుమార్లు తేటతెల్లమైంది. మొన్న జూలై 31వ తేది రాత్రి గౌతమి ఎక్స్‌ప్రెస్ రైలుకు అగ్ని ప్రమాదం సంభవించి దాదాపు 40 మంది వరకు సజీవ దహనమైన సంఘటన రైల్వేల పనితీరుకు, అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. హైదరాబాద్ - కాకినాడల మధ్య తిరిగే గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో అర్ధరాత్రి ఒక్కసారిగా అగ్నికీలలు ఉవ్వెత్తున ఎగసి ఏమి జరుగుతుందోనని అందులోని ప్రయాణీకులు తెలుసుకొనేలోగానే ఆ మంటల తాకిడికి మాడి మసైపోయారు పలువురు. హృదయాలను ద్రవించే ఈ సంఘటన పట్ల రైల్వే మంత్రిత్వశాఖ ప్రవర్తించిన తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమౌతున్నాయి. ఇంత జరిగినా రైల్వే అధికారులు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ దుర్ఘటన జరిగిందని కొందరు, కంపార్టుమెంట్‌లో సాంకేతికంగా తలెత్తిన లోపం వల్ల మంటలు రేగాయని ఇంకొందరు, బ్రేక్ సిస్టమ్ దగ్గర రాపిడి కారణంగా 'అగ్ని ప్రమాదం జరిగిందని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నా; విద్రోహ చర్యే కారణమని అధిక సంఖ్యాకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ దుర్ఘటన జరిగి 20 రోజులు గడుస్తున్నా దేనివల్ల ఈ ప్రమాదం సంభవించింది అనే దానిపై అధికారులు ఇప్పటివరకు స్పష్టమైన వివరణ ఇవ్వడం లేదు. మరో వైపు రైల్వే స్టేషన్లు, రైళ్లలో కనీస సౌకర్యాలు లేకపోవడం పట్ల రైల్వే ఉన్నతాధికారులే క్రింది స్థాయి సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తు కేంద్ర మంత్రి పనబాకలక్ష్మి సైతం రైల్వే జీఎం చేతకాని దద్దమ్మ అని వ్యాఖ్యానించడం తెలిసిందే. రైలు ప్రమాదాలు, కనీస సౌకర్యాల లేమిపై వివిధ వర్గాల ప్రజల అభిప్రాయాలు క్రింది విధంగా వున్నాయి.


ఘోర దుర్ఘటనకు ఆనవాలు గౌతమి ఎక్స్‌ప్రెస్‌లోని ఈ రైలు పెట్టెలు.

## ప్రాణాలకు రక్షణ కావాలి

ఏదైనా దుర్ఘటన జరిగి ప్రయాణీకుల ప్రాణాలు కోల్పోయిన తర్వాత ఎక్స్‌గ్రేషియో ప్రకటించడం కాదు ప్రాణాలకు రక్షణ కావాలి. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వుండే రైళ్లలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినట్లయితే గౌతమి ఎక్స్‌ప్రెస్ లాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రయాణీకుల ప్రాణాలు గాలిలో కలసిపోకుండా కాపాడవచ్చు. టికెట్ల ధరలు పెంచి ఆదాయం గడించడమే కాదు ప్రయాణీకులకు తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.



**బి.పద్మ**, నెల్లూరు.

## నిర్లక్ష్యానికి నిదర్శనం



ఇటీవల జరిగిన గౌతమి ఎక్స్‌ప్రెస్ అగ్ని ప్రమాద దుర్ఘటన అత్యంత హృదయ విదారకమైనది. ప్రయాణీకులు నిశిరాత్రి నిద్రలో వుండగా వున్నట్టుండి మంటలు చెలరేగి ఐదు బోగీలు అగ్నికి ఆహుతి కావడం అందులోని ప్రయాణీకులు ఆ మంటల్లోనే బూడిద కావడం పలువురిని కదిలించే సంఘటన. దేనివల్ల అగ్నిప్రమాదం జరిగిందో ఇంతవరకు అధికారులు కనిపెట్టలేకపోయారు. ప్రయాణీకుల పట్ల ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి వున్న నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుంది ఈ సంఘటన.

**నాగేంద్ర**, నెల్లూరు.

## బాధగా వుంది

నిత్యం లక్షలాదిమంది ప్రయాణించే రైళ్ల వల్ల కేంద్ర ప్రభుత్వానికి వందల కోట్ల ఆదాయం వస్తున్నది. అయినా ప్రయాణీకులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో మాత్రం ప్రభుత్వ విఫలమౌతోంది. పాలకులు, అధికారులు రైల్వేల అభివృద్ధికి చర్యలు తీసుకొంటున్నామని పదే పదే ప్రకటిస్తున్నా పలు రైల్వే స్టేషన్‌లలో త్రాగేందుకు నీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు లేక ప్రయాణీకులు అవస్థలు పడుతున్నారు. మరో వైపు ప్రమాదం జరిగినప్పుడు యుద్ధ ప్రాతిపదికన సహాయక కార్యక్రమాలు చేపట్టడంలో అధికారులు వైఫల్యం చెందారు.



**సురేంద్రరెడ్డి**, నెల్లూరు.

